బోడుప్పల్లో హెల్త్ సిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



బోడుప్పల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఎంవిఆర్, కేఏఆర్ యాజమాన్య సౌజన్యంతో "హెల్త్ సిటీ హాస్పిటల్" ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ పాల్గొని ఆసుపత్రి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆర్ఎస్ ప్రవీణ్ మాట్లాడుతూ దళిత బహుజనులు అన్ని రంగాలలో విజయం సాధించాలని, వైద్యరంగంలో సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన హెల్త్ సిటీ హాస్పటల్ యాజమాన్యానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు, బోడుప్పల్ ప్రజలకు నిస్వార్థంగా కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు హెల్త్ సిటీ హాస్పిటల్ ప్రారంభించారాని, బోడుప్పల్ పాఠశాల ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మల్లె పోగు విజయ రాజు మాట్లాడుతూ మా ఈ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను బోడుప్పల్ లో ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఈ ఎన్ టి, న్యూరాలజీ, ఆస్ట్రాలజీ, అనస్థలాజీ, ప్లాస్టిక్ సర్జరీ, న్యూరో సర్జన్, క్రిటికల్ కేర్, పెయిన్ మేనేజ్మెంట్, డెర్మటాలజీ, యూరోలజీ వంటి సేవలను నిరుపేదలకు అత్యంత చవక ధరలతో మా సేవలను వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో బిఎస్పి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల అంబేద్కర్, బీఎస్పీ నాయకులు స్థానిక ప్రజలు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాగ్ అంబర్ పెట్ :- సెప్టెంబర్ 22బీ(వాయిస్ టూ డే) వినాయక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. బాగ్అంబర్పేట డివిజన్ లోని శారదానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయకుడి మండపం వద్ద అర్వింద్ బాబు ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ బి. పద్మ వెంకటరెడ్డిలు పాల్గొని స్వయంగా భక్తులకు ప్రసాదం వడ్డించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాబు, గణేష్, గోపీ, రామకృష్ణ, విక్రంరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీరాములు ముదిరాజ్ ,ఎర్రబోలు నర్సింహారెడ్డి, మదుసూధన్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వెంకటరెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన

బీఆర్ఎస్ నాయకులు

అంబర్ పేట:- సెప్టెంబర్ 22:(వాయిస్ టూ డే) బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్ పార్టీలో చేరిన బాగ్ అంబర్పేట కార్పొరేటర్ భర్త, బీజేపీ గ్రేటర్ మాజీ అధ్యక్షుడు బి. వెంకటరెడ్డిని కలిసి పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు మోర శ్రీరాములుముదిరాజ్, ఎర్రబోలు నర్సింహారెడ్డి, మధుసూధన్ రెడ్డి, కాడిగె శ్రీనివాస్, వి.మహేందర్రెడ్డి, దిలీప్, సాయి తదితరులు పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. పార్టీలోకి రావడాన్ని స్వాగతించారు.

మెకానిక్ షాప్ ప్రారంభోత్సవం చేసిన స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్

బోడుప్పల్, సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) : బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 4వ డివిజన్ టెలిఫోన్ కాలనిలో "వేద శ్రీ మెకానిక్ షాపును" ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, యువనాయకులు బింగి యోగేష్ యాదవ్, పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

టిఆర్ఎస్‌లో చేరిన పద్మ వెంకటరెడ్డి దంపతులకు ఘన స్వాగతం

బాగ్ అంబర్పేట :- సెప్టెంబర్ 22బీ(వాయిస్ టూ డే) బిజెపికి రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన బాగ్ అంబర్ పేట కార్పొరేటర్ బి. పద్మ వెంకటరెడ్డి దంపతులకు ఘన స్వాగతం లభించింది. ఆ పార్టీ నాయకులు పి గెలవయ్య ఆధ్వర్యంలో 200 మంది నాయకులు, కార్యకర్తలు ఆంధ్ర బ్యాంక్ చౌరస్తా నుంచి పెద్ద ఎత్తున ర్యాలీగా వచ్చి పద్మా వెంకటరెడ్డి దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సిహెచ్ చంద్రమోహన్, నాయకులు టి రమేష్, పద్మజా ముదిరాజ్, పల్లె భారతి రెడ్డి, శారద తదితరులు పాల్గొన్నారు.

గణేష్ మండపాలలో పూజలు నిర్వహించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

జూబ్లీహిల్స్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) బోరబండ డివిజన్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే . హైదరాబాద్ జిల్లా బి అర్ యెస్ పార్టీ అధ్యక్షులు మాగంటి గోపీనాథ్ పలుబస్తీలలో గణేష్ మండపాలను సందర్శించి పూజలు నిర్వహించారు. 1. సైట్ 1 కాలనీ 2.రాజ్ నగర్ 3. వినాయక్ రావు నగర్, బస్ స్టాప్, 4.బంజార నగర్ 5.సైట్ 2 కాలనీ, 6. సాయిబాబా నగర్, 7. సైట్ 3 కాలనీ , దేవాలయం, 8.పెద్దమ్మ నగర్ గల గణేష్ మండపాల వద్ద పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హైదరాబాద్లో గీత కార్మికుల ఆందోళన

అశోక్ నగర్ : ధర్నా చౌక్ సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే) ప్రభుత్వం కల్లు గీత కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ హైదరాబాద్లో గీత కార్మికుల ఆందోళనకు దిగారు. ఇందిరా పార్కు ధర్నా చౌక్ లో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మోకు ముస్తాదు వేసుకొని వినూత్న రీతిలో మహాధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గౌడ సంఘాల జేఏసీ నేత బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కల్లు గీస్తున గీత కార్మికులకు భరోసా లేదని అన్నారు. కల్లుగీత కార్మికులకు సేఫ్టీ మోకులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి కల్లుగీత సొసైటీకి ఐదు ఎకరాల భూమి ఇవ్వాలనే జీవో నెంబర్ 565 అమలు చేయాలన్నారు. 2023-24 బడ్జెట్ లో కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం 100 కోట్లు కేటాయించిన ప్రభుత్వం ... ఆరు నెలలు గడుస్తున్నా ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని వాపోయారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి కల్లు గీత కార్మికులు తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

స్పృహ తప్పి పడి ఉన్న వ్యక్తిని రక్షిద్దామని 108 కాల్ చేసిన పోలీసులు

చనిపోయాడని నిర్ధారించిన 108 సిబ్బంది

సికింద్రాబాద్, తార్నాక: సెప్టెంబర్ 22 (వాయిస్ టుడే ప్రతినిధి) శుక్రవారం ఉదయం 11:50 గంటల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న బ్లూ కోల్ట్ సిబ్బంది, తార్నాక ఎక్స్ రోడ్ లోని ఫ్లైఓవర్ కింద గుర్తుతెలియని సుమారు 45 నుండి 50 సంవత్సరాలు గల వ్యక్తి స్పృహ తప్పి పడివుండటం చూసి, 108 అంబులెన్సు కాల్ చేయగా, 108 సిబ్బంది స్థలానికి చేరుకుని పరీక్షించగా అతడు చనిపోయాడని నిర్ధారించారని. అతడు అక్కడే బిక్షాటన చేస్తుంటాడని పోలీసు వారి ఎంక్వయిరీ లో తెలిసిందనీ ఓయూ ఎస్సై మల్లేశం తెలిపారు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఓయూ పోలీసులు తెలిపారు.

గాగ్గిరెడ్డిపల్లిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎంపీపీ వినీత రెడ్డి

కుంకుమ పూజ,అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం

చిగురుమామిడి: కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో అంజనీపుత్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణపతి విగ్రహం వద్ద శుక్రవారం పెద్ద ఎత్తున మహా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వినాయకుడి వద్ద గల కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు.గణనాథుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని పాడిపంటలు బాగుండాలని పూజలు నిర్వహించారు.అనంతరం సింగిరెడ్డి విజేందర్ రెడ్డి,అజయ్ రెడ్డి ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీపీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వినాయక విగ్రహ దాత సింగిరెడ్డి రాజిరెడ్డి, పులిహోర దాత సింగిరెడ్డి జస్విక్ రెడ్డి,అన్నాడి మల్లారెడ్డి,లడ్డు దాత సింగిరెడ్డి ప్రకాష్ రెడ్డి,కలువల రాజేశ్వర్ రెడ్డి,బాల్ రెడ్డి,అంజిరెడ్డి, రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, తిరుపతిరెడ్డి,రాజిరెడ్డి,మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి,చెంద్రరెడ్డి, రమణారెడ్డి,మధుసూదన్ రెడ్డి, భూపాల్ రెడ్డి,సన్నీ రెడ్డి,రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి, రంగారెడ్డి, నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి,స్వామి రెడ్డి,లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ పంటల సాగుతో ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ

కరీంనగర్:నాబార్డ్ వారి సౌజన్యంతో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో క్లైమేట్ ప్రూఫింగ్ ప్రాజెక్టు రైతులను సేంద్రీయ వ్యవసాయ పద్ధతుల సాగు విధానాలపైన అవగాహన సదస్సుకు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం పొలాసకు 22మంది రైతులను తీసుకెళ్లినట్లు జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్ తెలిపారు.ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రజనీ దేవి మాట్లాడుతూ రైతులు సేంద్రియ పద్ధతుల్లో పంటలు పండించడం వల్ల ఖర్చులను తగ్గించుకొని ఆదాయాన్ని పెంచుకోవడం జరుగుతుంది దీనిలో ఘన జీవామృతము, జీవామృతం, దశపరణి కషాయం వీటి తయారీ విధానాలు,వాటి పిచికారి విధానాలు వాటి వాలిడిటీ గురించి రైతులకు వివరించారు.కేంద్రీయ పద్ధతిలో పండిస్తున్న కంది పంట, మిల్లెట్ సాగును,ఆముదం సాగు నువ్వుల సాగు ఫీల్డను రైతులు క్షేత్ర పర్యటన ద్వారా తెలుసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్, జనవికాస ప్రతినిధులు రాజు, మనీషాతో పాటు వి డబ్ల్యూ సి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రైతులు లక్ష్మారెడ్డి,సంజీవ అరుణ్, రాంబాబు,మల్లేశం,తదితరులు పాల్గొన్నారు